అక్రమాలు అరికట్టండి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు లోని దేచిరాజు సత్రం నిర్వహణకు ఉన్న భూమిని అక్రమంగా విక్రయించి అవినీతికి పాల్పడుతున్నారని సోమవారం మంగళగిరిలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి పెదనందిపాడు కోదండ రామాలయ సంఘ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సత్రానికి పెదనందిపాడులో 12.62 ఎకరాలు, కాకుమాను మండలం కొమ్మూరులో 10.90 ఎకరాలు, బాపట్ల జిల్లా మార్టూరులో 15.28 ఎకరాలు భూమి ఉందని అయితే దేచిరాజు వారసులు అని చెప్పుకొంటూ కొందరు భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారని తెలిపారు. పెదనందిపాడు, కొమ్మూరులో ఉన్న పొలం దేవాదాయ శాఖ పేరుతో ఉండాలని. ఆ పొలాన్ని కామేశ్వరి పేరిట బదిలీ చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. మార్టూరులో ఉన్న పొలాన్ని ఇళ్ల స్థలాల నిమిత్తం విక్రయించారని ఈ పొల వివాదం కోర్టులో ఉన్నందున ఆ డబ్బును కోర్టులో డిపాజిట్ చేయించడంతో పాటు పెదనందిపాడు, కొమ్మూరులో ఉన్న భూమిని దేవాదాయ శాఖ పేరిట మార్చాలని వారు వినతిపత్రంలో కోరారు. ఆ పొలాన్ని కోదండ రామాలయం నిర్వహణ కోసం కేటాయించాలని ఇందుకు ఉత్తర్వులు లివ్వాలని రామాలయ అభివృద్ధి సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

మంత్రి రామనారాయణ రెడ్డికి వినతిపత్రం అందించి మాట్లాడుతున్న సంఘ సభ్యులు

రామోజీ ఫిల్మ్‌సిటీలో థ్రిల్-ఎ-థాన్

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: ప్రత్యేకంగా రామోజీ ఫిల్మ్‌సిటీలో ఆగస్టు 15వ తేదీ నుంచి నెల రోజుల పాటు థ్రిల్-ఎ-థాన్ పేరిట వారాంతాల్లో జరిగే థ్రిల్లింగ్ సాహసాలను ఆస్వాదించేందుకు పర్యాటకులకు అవకాశం కల్పిస్తున్నారు. ఫిల్మ్‌సిటీలోని అడ్వెంచర్ ల్యాండ్ సాహస్‌లో సాహసాలు, వినోదంతో కూడిన ఉత్తేజకరమైన అనుభూతిని పొందవచ్చు. థ్రిల్ కోరుకునే వారి కోసమే సెప్టెంబరు 15వ తేదీ వరకు ఈ సరికొత్త ఈవెంట్ ఆహ్వానం పలుకుతోంది. రొటీన్‌కు భిన్నంగా ఆహ్లాదకరమైన ఉత్సాహంతో కూడిన సాహసాలను కోరుకునే వారు శని, ఆదివారాల్లో ఈ థ్రిల్-ఎ-థాన్‌లో పాలుపంచుకోవచ్చు.

సాహసాలతో సందడి.. వారాంతాలను సాహసాలతో ఆస్వాదించాలనుకునే వారు థ్రిల్ ఎ థాన్‌లో పాల్గొని హై రోప్ కోర్సు, జిప్ లైన్ నుంచి ఫండమెంటల్ ఛాలెంజ్‌లు, హ్యాపీ హిట్‌లు, సుమో సూట్‌లు, ఇసుక వాలీబాల్ ఇలా రోజంతా రామోజీ ఫిల్మ్‌సిటీలో అడ్వెంచర్లతో సరికొత్తగా గడిపేయొచ్చు. పర్యాటకులు సాహసాలపై ఉన్న మక్కువను తీర్చుకొనేందుకు వారాంతాల్లో ఈ థ్రిల్-ఎ-థాన్‌లో పాలుపంచుకోవచ్చు. రుచికరమైన పోషకాలతో సిద్ధం చేసిన ఆహారాన్ని సైతం ఆస్వాదించేలా ఏర్పాట్లు ఉంటాయి.

ప్రత్యేక ప్యాకేజీలు.. థ్రిల్-ఎ-థాన్‌లో పాల్గొనాలనుకొనే వారికి రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులో ఉంచింది. అడ్వెంచర్ ప్లస్, అడ్వెంచర్ లైట్ ప్యాకేజీలను అందిస్తున్నారు. కుటుంబం, స్నేహితులతో వారాంతపు విహారాన్ని కోరుకునే వారు, వ్యక్తిగత అడ్వెంచర్ అన్వేషకులు, పాఠశాలల బృందాలు, కార్పొరేట్లు. ఇలా ఎవరైనా అద్భుతమైన సాహసాలను ప్రత్యక్షంగా ఆస్వాదించే అవకాశం ఉంటుంది.

అడ్వెంచర్ ప్లస్: ఈ ప్యాకేజీని ఎంచుకొనే వారికి రూ.999లతో రోజంతా ఆయా కార్యకలాపాలకు యాక్సెస్‌తో సాహసానుభవాన్ని సొంతం చేసుకొనే అవకాశం కల్పిస్తున్నారు.

అడ్వెంచర్ లైట్: ఈ ప్యాకేజీలో ఒక్కొక్కరికి రూ.500లతో వివిధ రకాల కార్యకలాపాల్లో నచ్చిన వాటిని ఎంపిక చేసుకొని వాటిల్లో పాల్గొనే వెసులుబాటు కల్పించారు.

వెంటనే బుక్ చేసుకోండి.. ఈ ప్రత్యేక ప్యాకేజీలను ముందస్తుగా వెంటనే బుక్ చేసుకొని థ్రిల్-ఎ-థాన్‌ను ఆస్వాదించేందుకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

మరింత సమాచారం కోసం..

థ్రిల్-ఎ-థాన్‌లో పాలుపంచుకోవాలనుకొనే వారు మరింత సమాచారం కోసం 76598 76598, 80086 07026 కు కాల్ చేయండి. www.ramojifilmcity.com లో లాగిన్ అవ్వండి.

నెలరోజుల పాటు వారాంతాల్లో సాహసాలు

DAWN TO DUSK ADVENTURE
THRILL-A-THON
15TH AUG TO 15TH SEPT

RAMOJI FILM CITY

14న ఉద్యోగ మేళా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన గుజ్జనగుండ్లలోని కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రఘు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిసర ప్రాంతాల్లోని యువత మేళాను వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 98668 22697, 87907 90762 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

PARAS

నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం: డి.నెం. 1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-I, మసీదు బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84 CIN: U67120TG2007PLCO53327, ఫోన్: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301. ఇమెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు గల నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు), తనఖారుణగ్రస్తు(లు) మరియు గ్యారెంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్ – మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)కు తనఖాపెట్టబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే సంభావిత/భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువతెలిపిన స్థిరాస్తులు, సెక్యూర్డ్ క్రెడిటార్ (PARAS)కు ఒక పోర్ట్‌ఫోలియో కింద చెల్లించాల్సిన బకాయి సొమ్ము 31.07.2024 నాటికి రూ.36,25,74,419/- (ముప్పై ఆరు కోట్ల ఇరవై ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల పందొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఖర్చులను మెసర్స్ కొత్తూరి వెంకటరత్నం కంపెనీ(బకాయి రూ.9,35,95,368/-), మెసర్స్ శ్రీ లక్ష్మీ చిల్లీస్ ట్రేడింగ్ కంపెనీ(బకాయి రూ.3,58,09,017/-), మెసర్స్ శ్రీ రాఘవేంద్ర చిల్లీస్ ట్రేడింగ్ కంపెనీ(బకాయి రూ.3,58,11,332/-), మెసర్స్ శ్రీ వాసవీ చిల్లీస్ ట్రేడర్స్(బకాయి రూ.6,81,52,802/-), మెసర్స్ వరసిద్ధి వినాయక ట్రేడర్స్(బకాయి రూ.3,55,92,859/-), మెసర్స్ విజయలక్ష్మి చిల్లీస్ కార్పొరేషన్(బకాయి రూ.9,36,13,041/-) (రుణగ్రహీతలు), శ్రీ కొత్తూరి వెంకట వర ప్రసాదరావు గుప్తా, శ్రీ కొత్తూరి వెంకట శివ కోటేశ్వరరావు గుప్తా, శ్రీ ఊర సత్యనారాయణ గుప్తా, శ్రీమతి ఊర రాజేశ్వరి, శ్రీమతి శ్యామల పరిమి, శ్రీమతి అమర నాగ మల్లీశ్వరి, శ్రీమతి కొత్తూరి సత్యవతి దేవి, శ్రీ వెంకట సుబ్బారావు కొత్తూరి, శ్రీమతి కొత్తూరి పావని పద్మజ, శ్రీ అమర వెంకటేశ్వర్లు, శ్రీమతి గోపు రాజ రత్న సింధూరి, శ్రీ గోపు సుబ్రమణ్యం, శ్రీ గోపు కృష్ణ రాఘవేంద్ర గుప్తా (గ్యారెంటర్లు/తనఖారుణగ్రస్తులు) నుండి రాబట్టుకునేందుకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతిపదికన 30.08.2024 (శుక్రవారం) నాడు విక్రయించబడును.

షెడ్యూలు ఆస్తిని సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం" విధానంలో విక్రయించవలసిన అధీకృత అధికారి నిర్ణయించారు. ఇ-వేలం తేది, బిడ్ ఫారం దాఖలు చివరి తేది, రిజర్వు ధర, ధరావతు, బిడ్ పెంపుదల మొత్తము మరియు ఇ-వేలం సమయం వివరాలు దిగువనివ్వబడినవి:

తనిఖీ తేది మరియు సమయం	బిడ్ దాఖలు చివరి తేది	ఇ-వేలం తేది	కనీస బిడ్ పెంపుదల
22.08.2024 ఉ.10.00 గం.నుండి సా.5.00 గం. మధ్య	29.08.2024న సా.5.00 గం.కు లేదా ఆలోగా	30.08.2024 (శుక్రవారం)	రూ.1,00,000/-
ఇ-వేలం సమయం ఐటం నెం.1	(ఒకే లాట్ క్రింద ఎ,బి,సి,డి) ఉ.11.00 గం.నుండి ఉ.11.30 గం.వరకు.		

* ఇ-వేలం సమయం ప్రతీసారి 5 నిమిషాల ఆటో పొడిగింపు క్లాజ్ అనగా వేలం ముగింపుకు ముందు బిడ్ వేస్తే ఇవేలం ముగింపు సమయం ప్రతిసారి 5 నిమిషాలకు పొడగించబడును.

సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauction.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" లో అమ్మకంలో పాల్గొనవలసిందిగా ప్రజానీకాన్ని కోరడమైనది. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించు వ్యక్తి: 1) శ్రీ ధరణి కృష్ణ, సంప్రదించు నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి: 1) dharani.p@c1india.com & 2) andhra@c1india.com.

నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం: డి.నెం. I-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-I, మసీదు బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84 CIN: U67120TG2007PLCO53327, ఫోన్: 040-41413333, ఇమెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

ఖాతా నెం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బ్రాంచి	మిడ్ కార్పొరేట్ బ్రాంచి- పంజాగుట్ట హైదరాబాద్
IFSC కోడ్	UBIN0577901.

పై వేలం పట్టికలో తెల్పిన చివరి తేదిలోపు అవసరమైన వివరాలు అనగా ఇఎండి డిపాజిట్ రుజువు, పాన్ కార్డు, ఆధార్, చిరునామా మరియు ఐడి రుజువులతో ఆన్‌లైన్‌లో బిడ్ ఫారాలను దాఖలు చేయవల్సిందిగా ఔత్సాహిక బిడ్డర్లకు విజ్ఞప్తి. ఔత్సాహిక బిడ్డర్లు తగువిధంగా పూరించిన బిడ్‌ఫారం హార్డుకాపీతోపాటు పై డాక్యుమెంట్ స్వీయధీకృత కాపీలను రిజిస్టర్డు పోస్టు/ స్పీడ్ పోస్టు/ కొరియర్ ద్వారా ఈ క్రింది చిరునామాలోని దిగువసంతకందారుకు 29.08.2024 సా.5.00 గం.లోగా చేరేలా పంపవలెను: శ్రీ పి.రామకృష్ణ చౌదరి, అధీకృత అధికారి మరియు వైస్ ప్రెసిడెంట్, మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS), డోర్ నెం.1-55, 4వ అంతస్తు, 'రాజ ప్రాసాదము', మసీదుబండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్ 500084. *(తపాలా జాప్యాలు అంగీకరించబడవు.)

ఇ-వేలంలో పాల్గొనే ముందు ఆస్తినిచూసి సంబంధిత ఎస్ఆర్ఓ వద్ద దాని రిజిస్ట్రబిలిటీ, ఆస్తి వివరాల గురించి స్వయంగా సంతృప్తి చెందవల్సిందిగా కూడా ఔత్సాహిక బిడ్డర్లకు విజ్ఞప్తి. వివరమైన సందేహ నివృత్తులు, నియమనిబంధనలు, మార్గదర్శనం, షెడ్యూలు ఆస్తి తనిఖీ, ఇ-వేలం అమ్మకానికి ఉంచిన ఆస్తి టైటిల్ డీడ్స్ మరియు ఇటీవలి ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్లను చదువుకొనుట, ఆస్తి టైటిల్ గురించి తగు జాగ్రత్త వహించడం మరియు స్వయంగా సంతృప్తి చెందుటకు శ్రీ యాసీర్, సీనియర్ మేనేజర్ (కాంటాక్ట్ మొబైల్ నెం.7032806200, (ఇమెయిల్ ఐడి: yaseer@paras.org.in) ను సంప్రదించవల్సిందిగా కూడా ఔత్సాహిక పాల్గొనువారికి విజ్ఞప్తి.

స్థిరాస్తుల వివరం

ఐటం నెం.1 (ఒకే లాట్ క్రింద ఎ, బి, సి, డి)	రిజర్వు ధర: రూ. 3,00,00,000/-,	ధరావతు: రూ. 30,00,000/-

1(ఎ): శ్రీ గోపు కృష్ణ రామవేంద్ర గుప్తకు చెందిన గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పట్టణ సర్వే ఇంకా నిర్వహించలేదు. రామచంద్రపురం అగ్రహారం, నెం.1053, బ్లాక్ నెం.4, డోర్ నెం.78/1, 1168 చ॥గజాల విస్తీర్ణం (1168 చ॥గజాల విస్తీర్ణ మొత్తంలో 67.31 చ॥గజాలు రోడ్డు వెడల్పునకు తీసివేయగా ప్రస్తుతం 1100.69 చ॥గజాల విస్తీర్ణం మాత్రమే అందుబాటులో కలదు) గ్రౌండ్ ఫ్లోర్‌పై నిర్మించబడిన ఎసి షీట్ గోదాం. సరిహద్దులు: తూర్పు: సూర్యదేవర ప్రకాశమ్మ స్థలం, 87 అ॥, దక్షిణం: విక్రయదారుచే వదిలివేసిన 30 అడుగుల వెడల్పు రోడ్డు, 121.06 అ॥, పడమర: కొత్తూరి వెంకట శివకోటేశ్వర గుప్త స్థలం, 84 అ॥, ఉత్తరం: పీకాల వాగు, 124.06 అ॥.

1(బి): శ్రీ కొత్తూరి వెంకట శివ కోటేశ్వర గుప్తకు చెందిన గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ పరిధి, పట్టణ సర్వే ఇంకా నిర్వహించలేదు, రామచంద్రపురం అగ్రహారం, నెం. 1053, బ్లాక్ నెం.4, డోర్ నెం.78/1, 146 చ॥గజాల విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్‌పై నిర్మించబడిన ఎసి షీట్ గోదాం. సరిహద్దులు: తూర్పు: నీలం కామేశ్వరి నుండి కొనుగోలు చేయబడిన కొనుగోలుదారు స్థలం, 82 అ॥, దక్షిణం: విక్రయదారులచే వదిలివేయబడిన 30 అడుగుల వెడల్పు రోడ్డు, 16 అ॥, పడమర: విక్రయదారుచే సూర్యదేవర చంద్రశేఖర్‌కు విక్రయించిన స్థలం, 82 అ॥, ఉత్తరం: పీకాల వాగు, 16 అ॥,

1(సి): శ్రీ కొత్తూరి వెంకట శివ కోటేశ్వర గుప్తకు చెందిన గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ పరిధి, పట్టణ సర్వే ఇంకా నిర్వహించలేదు. రామచంద్రపురం అగ్రహారం, నెం. 1053, బ్లాక్ నెం.4, డోర్ నెం.78/1, 249 చ॥గజాల విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్‌పై నిర్మించబడిన ఎసి షీట్ గోదాం. సరిహద్దులు: తూర్పు: కొడూరు సుశీల నుండి కొనుగోలు చేయబడిన కొనుగోలుదారు స్థలం, 82.06 అ॥, దక్షిణం: విక్రయదారులచే వదిలివేయబడిన 30 అడుగుల వెడల్పు రోడ్డు, 27.03 అ॥, పడమర: బొళ్ళసం స్వరాజ్యమ్మ నుండి కొనుగోలు చేయబడిన కొనుగోలుదారు స్థలం, 82 అ॥, ఉత్తరం: పీకాల వాగు, 27.03 అ॥

1(డి): శ్రీ కొత్తూరి వెంకట శివ కోటేశ్వర గుప్తకు చెందిన గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ పరిధి, పట్టణ సర్వే ఇంకా నిర్వహించలేదు. రామచంద్రపురం అగ్రహారం, నెం. 1053, బ్లాక్ నెం.4, డోర్ నెం.78/1, 1080 చ॥గజాల విస్తీర్ణపు గ్రౌండ్ ఫ్లోర్‌పై నిర్మించబడిన ఎసి షీట్ గోదాం. సరిహద్దులు: తూర్పు: గోపు కృష్ణ రామవేంద్ర గుప్త స్థలం, 84 అ॥, దక్షిణం: ఇతరులచే వదిలివేయబడిన 30 అడుగుల వెడల్పు రోడ్డు, 116.09 అ॥, పడమర: నీలం కామేశ్వరమ్మ నుండి కొనుగోలు చేయబడిన స్థలం, 82.06 అ॥, ఉత్తరం: పీకాల వాగు, 116.09 అ॥ (ఐటం నెం. 1 బి, సి, డి ల మొత్తం విస్తీర్ణం 1475 చ॥గజాలుగా ఉన్నది {3 రిజిస్ట్రేషన్‌లకు సంబంధించినవి} 68 చ॥ గజాలు రోడ్డు వెడల్పునకు తీసివేయగా ప్రస్తుతం 1407 చ॥గజాలు మాత్రమే అందుబాటులో కలదు. ఐటం నెం. 6 (ఎ, బి, సి, డి)ల మొత్తం విస్తీర్ణం 1100.69+ 1407= 2507.69 చ॥గజాలు) మొత్తం గోదాముల ఫ్లింత్ ఏరియా 10331 చ॥అడుగులు (6 ఎ, బి, సి, డి)

గమనిక: పైఆస్తులన్నీ 1. మెసర్స్ కొత్తూరి వెంకట రత్నం కంపెనీ, 2. మెసర్స్ విజయలక్ష్మి చిల్లీస్, 3. మెసర్స్ వరసిద్ధి వినాయక ట్రేడర్స్, 4. మెసర్స్ శ్రీ వాసవి చిల్లీస్ ట్రేడర్స్, 5. మెసర్స్ శ్రీ రాఘవేంద్ర చిల్లీస్ ట్రేడింగ్ కంపెనీ, 6. మెసర్స్ శ్రీ లక్ష్మి చిల్లీస్ ట్రేడింగ్ కంపెనీ యొక్క రుణాల ఉమ్మడి కొల్లేటరల్ సెక్యూరిటీలై ఉన్నవి. అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.paras.org.in/tenders ను చూడగలరు.

ప్రదేశం: హైదరాబాద్ తేది: 07-08-2024

అధీకృత అధికారి
పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

ఆటో కార్మికులను ఆదుకోవాలి

మంత్రి లోకేశ్‌కు వినతులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలను నేరుగా కలుసుకుని విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ వినతులను స్వీకరించారు.

★ ఆటో కార్మికుల సంక్షేమం కోసం మంగళగిరిలో ఎంఎస్ఎంఈ ఆటో పార్క్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్‌కు మోటారు టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు సోమవారం వినతిపత్రం అందజేశారు.

★ కొవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందించిన తమను 2021 సెప్టెంబరులో ఉద్యోగాల నుంచి గత వైకాపా ప్రభుత్వం తొలగించిందని ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న సిబ్బంది మంత్రి లోకేశ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

మంత్రి లోకేశ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మంగళగిరి ఆటోనగర్ కార్మికులు

★ భర్త చనిపోయాడని.. ముగ్గురు పిల్లలతో 26 ఏళ్లుగా అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం ఆత్మకూరుకు చెందిన చింతల చెరువు మరియమ్మ కోరారు.

★ విద్యుత్తు బిల్లు అధికంగా వచ్చిందనే నెపంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్ పునరుద్ధరించాలని తాడేపల్లికి చెందిన కేశవరావు కోరారు. హత్యకు గురైన తన సోదరుడు మరణ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయించాలని తాడేపల్లికి చెందిన ప్రసాదరావు కోరారు.

★ ఎంసీఏ చదివిన తనకు ఉద్యోగం ఇప్పించాలని పెద్దవడ్లపూడికి చెందిన మానస విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించిన మంత్రి నారాలోకేశ్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

సేవలు అభినందనీయం

నరసింహారెడ్డిని సత్కరిస్తున్న లక్ష్మణరెడ్డి, ప్రతినిధులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా 51 ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి 4,100 యూనిట్ల రక్తాన్ని సేకరించిన సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి సేవలు అభినందనీయమని జన చైతన్య వేదిక అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. జీఎస్టీ కమిషనర్ చేస్తున్న సమాజ సేవను గుర్తించిన పౌర సంస్థలు సోమవారం ఆయన్ను ఘనంగా సత్కరించాయి. ఈ సందర్భంగా లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 9వ తేదీన సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ చొరవతో ఆ శాఖ ఉద్యోగులు సిబ్బంది స్వచ్ఛందంగా 4,100 యూనిట్ల రక్తదానం చేశారన్నారు. సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధిగ్రస్థులకు అందించడం హర్షణీయమన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు రామచంద్రరాజు మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా రక్తదాతలుగా మారాలని పిలుపునిచ్చారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. జీఎస్టీ జాయింట్ కమిషనర్ లక్ష్మీనారాయణ, అధికారులు ఈశ్వర్, శ్రీనివాసరెడ్డి, మానవత ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, నేస్తం వ్యవస్థాపకుడు జలీల్ అహ్మద్, శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దిల్లీలో స్వాతంత్ర్య వేడుకలకు జడ్పీ ఛైర్‌పర్సన్‌కు ఆహ్వానం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో ఈనెల 15న జరగనున్న స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినాకు ఆహ్వానం లభించింది. క్రిస్టినాతో పాటు ఆమె భర్త కత్తెర సురేష్‌కుమార్‌ని కూడా ఆహ్వానించారు. ఈనెల 14న ఉదయం పది గంటలకు దిల్లీలోని అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో కార్యక్రమంలో క్రిస్టినా ప్రసంగించనున్నారు. తీన్‌మూర్తి మార్గంలోని ప్రధానమంత్రి సంగ్రహాల సందర్శన, ప్రముఖులతో కలిసి సన్మానం, విందులో పాల్గొంటారు. 15వ తేదీ ఉదయం ఎర్రకోటలో జరిగే వేడుకలో పాల్గొంటారు. కేంద్రం నుంచి ప్రత్యేక ఆహ్వానం రావడంపై జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టినా దంపతులు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

మాతృ మరణంపై సమీక్ష

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: జిల్లాలో ఒక్క మాతృ మరణం కూడా జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఇటీవల కొప్పురావూరు కాలనీ పట్టణ పీహెచ్‌సీలో సంభవించిన మాతృ మరణంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రసవ సమయంలో మహిళలు మరణించడానికి కారణాలను అధ్యయనం చేసి తెలుసుకున్న అంశాల ఆధారంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం లోతైన విశ్లేషణ అవసరమన్నారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మంగళగిరి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఈనెల 11వ తేదీ విశాఖలో నిర్వహించిన ఎన్నికల్లో కమిటీ ఏకగ్రీవమైంది. గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ భాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి షేక్ సందానికి రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం లభించింది. సందానిని తోటి పవర్ లిఫ్టింగ్ శిక్షకులు సోమవారం సత్కరించారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

BUSINESS OFFER

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేట్ ఉద్యోగులు 40సం. ఆపైన వయస్సు గలవారికి మా కార్పొరేట్ సంస్థలో మేనేజర్ హోదాలో నెలకు మంచి సంపాదన. Ph: 7416728821.

EDUCATION

APOSS ద్వారా డైరెక్ట్ - 10th/ ఒకే సం॥లో ఇంటర్ దూరవిద్య ద్వారా BA/ B.Com/ B.Sc./ M.A./ M.Com/ M.Sc./ MBA లకు సంప్ర॥ శ్రీ వర్ధని కోచింగ్ సెంటర్, 2/6, బ్రాడీపేట, గుంటూరు-2. ✆: 96521 46801, 95535 34072, 94402 14612.

Free Education in Germany. 3Years Course, Age: 18-28 yrs. (Hospitality, Food Technology, Nursing). Qul: Inter. ✆ 91053 69999.

FOOD

SHO తయారుచేస్తున్న స్వచ్ఛమైన తాటి బెల్లం, కేజి రూ 300/- మాత్రమే. సంప్రః SHO ఫ్యూర్ ఫుడ్స్, SHO బిల్డింగ్, 2/1 బ్రాడీపేట, గుంటూరు-2.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. గుంటూరుః మాధవి గ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1, 15 తేదీల్లో లాడ్జిలో మందులు.

TO LET

అమరావతి ధరణి కోటలోని అమరావతి టవర్స్‌లో 1 BHK ఫ్లాట్స్ అద్దెకు కలవు. అద్దె నెలకు రూ. 3500/- మాత్రమే. సంప్రః ✆: 75697 02090, 90140 93981.

EENADU e Classifieds

JOBS

YIP Pvt Ltd recruits Male or Female Age 18 to 45 Qul: 10th to any Degre, salary 18000 and above work from home facility is available. 81218 18692.

Wanted Field Executives Fr./Ex. Banking Collections. Salary: 12K- 15K+ 2500 for Petrol Ince+ Commi. ✆ 8985523104, 6304056516.

WANTED Teachers to teach LKG-II Class (Mother Teacher), Care takers. G.K.R. High School Pattabhipuram 1st line, GNT. ✆ 88976 82399.

Wanted Male Academic Principals qualification any Degree/P.G. Age Limit: 30 to 45 years. Salary: 30,000/- to 35,000/- Working Location: Guntur. Contact: 80085 56069.

Required employees for AP's leading food chain company. Accountant (1+Year experience/ Fresher): Thorough Tally knowledge on latest version P&L, Balance sheet preparation. Stores (1+Year experience/ Fresher): Incharge for raw material and finished goods. ✆ 90148 15077.

బార్ & రెస్టారెంట్లో పనిచే